# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## వరి మళ్ళు

నినుజూచి నా మనసు నెఱి పొంగి పోతుంది
రాజికా !
ఏ నోము పండిందొ రాజికా !
ఏ పూజ పూచిందొ రాజికా !
నీ సిగల బంగారు కేసరాలాడేను
రాజికా!
నీ రెక్కలను పసిమి నిగనిగలు చిమ్మేను
రాజికా!
నీ పాదు చల్లగా నీరూర నిలిచేను
రాజికా!
నీ పాల పొట్టలను తీపి తునకలు తొలకు
రాజికా!
నీ కుదురు పిప్పారి - నిలువెల్ల వెన్నులగు
రాజికా!
నీ వెన్నుపూసతే - అన్నము వెలసేను
రాజికా !
ఏ నోము పండిందొ రాజికా !
ఏ పూజ పూచిందొ రాజికా !

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుత మయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుత మయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహాకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu, varimaLLu, vari maLLu, annam, annamu, vari, kuduru, pAdu, callagA, bangAru sigalu